క్లుప్తంగా

స్నేహితుడి కుటుంబానికి రూ.70 వేల ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న వేణుగోపాల్ స్నేహితులు

మాకవరపాలెం: మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు రూ.70,000 ఆర్థిక సాయం అందించారు. మండలంలోని తామరం గ్రామానికి చెందిన మైచర్ల వేణుగోపాల్ గత నెలలో మరణించాడు. మృతుడుకి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పేద కుటుంబమైన వీరికి వేణుగోపాల్‌తో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు మంగళవారం రూ.70,000 నగదును అతడి భార్య నాగమణికి అందజేసి స్నేహం అంటే ఇదేనని నిరూపించుకున్నారు.

వారపు సంతకు వర్షం దెబ్బ

మాకవరపాలెం: వారపు సంతకు వర్షం అడ్డంకిగా మారింది. మండల కేంద్రంలో ప్రతి మంగళవారం వారపు సంతజరుగుతంది. అయితే మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ కాసి ఒక్కసారిగా వాతావరణం చల్లబడి సుమారు గంట పాటు వర్షం కురిసింది. దీంతో వ్యాపారులు, కొనుగోలుదారులకు ఇబ్బందులు తప్పలేదు. బేరాలు సాగక వ్యాపారులు ఉసూరుమన్నారు.

తుప్పల తొలగింపు


గొలుగొండ శ్మశాన వాటికి వద్ద తుప్పలు తొలగిస్తున్న దృశ్యం

గొలుగొండ: గొలుగొండ గ్రామంలో ఉన్న శ్మశాన వాటికిలో పేరుకుపోయిన తుప్పలను మంగళవారం తొలగించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా సర్పంచ్ కసిపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పండా వీధిలో మురుగు కాలువలు శుభ్రం చేయించారు. ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఉన్న చెత్తను తొలగించారు.

ఆదర్శప్రాయుడు వంగవీటి రంగా


వడ్డాదిలో రంగా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట : దివంగత నేత వంగవీటి రంగా నిజాయితీ గల నాయకుడని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. రంగా జయంతి సందర్భంగా వడ్డాదిలో రంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలన్న భావంతో రంగా నడిచేవారని, ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, కోపరేటివ్ అధ్యక్షుడు దొండా సన్యాశిరావు, సాయం రమేష్ పాల్గొన్నారు.

అవగాహనతోనే డెంగ్యూ నివారణ

మాడుగుల రూరల్ : డెంగ్యూ నివారణ మాసోత్సవాలలో భాగంగా కేజేపురం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలకు డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆశ దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారి కె. లీలాప్రసాద్ మాట్లాడుతు నీటి నిల్వ వున్న ప్రదేశంలో డెంగ్యూ వ్యాధి ప్రబలే దోమ జీవిస్తుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. పీహెచ్ఎన్ ఇందిర, హెచ్‌వీలు పుష్పకాంతం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ పరిశీలన

రావికమతం : కొత్తకోట సంత మార్కెట్‌లో రూ.18 లక్షల నాబార్డ్, పంచాయతీ నిధులతో నిర్మాణంలో ఉన్న దుకాణ సముదాయాన్ని నాబార్డ్ ఏజీఎం సామంత్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. గతంలో రుణం ఇచ్చినప్పటికీ మంజూరులో ఆలస్యం జరిగింది. పంచాయతీ పాలకవర్గం బ్యాంకు అధికారులను కలిసి రెండవ విడత నిధులు ఇవ్వాలని కోరడంతో ఆయన మంగళవారం పరిశీలించారు. సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు.


అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాపారపు అప్పలనర్స


తామరంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న దృశ్యం


అల్లూరి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సూర్యనారాయణ, రాజేష్ తదితరులు

తేజోమూర్తి.. విప్లవస్ఫూర్తి

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

తెల్లవారిని ముప్పు తిప్పలు పెట్టి.. మూడు చెరువుల నీళ్లు తాగించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన తెగువ, ధైర్యాలను వక్తలు, నాయకులు కొనియాడారు.

మాడుగుల : దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం అవురువాడ కాలనీలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ కిముడు మోద హైందవ గుప్తేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మన్యంలో జీవించి గిరిజనులకు అండగా ఉంటూ బ్రిటిష్ అధికారులను గడగడలాడించిన అల్లూరిని మరువరాదన్నారు. అనంతరం అల్లూరికి నివాళులర్పించారు. ఎంపీటీసీ చెదల క్రిష్ణందొర, మార్కెట్ కమిటీ చైర్మన్ శేనాపతి కొండలరావు, జేడీపేట సర్పంచ్ కొసిరెడ్డి క్రిష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు తాళ్లపురెడ్డి సోమన్న దొర, కోటి, తంటపురెడ్డి బన్ని, తాళ్లపురెడ్డి రాంబాబు, బొద్దపు భాస్కరరావు, పర్రే రామునాయుడు, సయ్యపురెడ్డి నారాయణరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో..

గొలుగొండ: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రాష్ట్ర, జిల్లా, డివిజన్ క్షత్రియ సంఘం ప్రతినిధులు, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో పార్కులో అల్లూరి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుతం పార్కు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో క్షత్రియ సంఘం ప్రతినిధులు మంతెన శ్రీరామరాజు, రాజాసాగి రామచంద్రరాజు, కాకర్లపూడి సత్యానారాయణ, శ్రీహరిరాజు, శిరంజీవిరాజు, రవిరాజు, నాగరాజు పాల్గొన్నారు.

పాచిలవానిపాలెంలో..

కె.కోటపాడు : పాచిలవానిపాలెంలో మంగళవారం అల్లూరి జయంతి నిర్వహించారు. వైస్ ఎంపీపీ సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఆకుల సాయిప్రసాద్‌తో పాటు స్థానిక యువకులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వార్డు మెంబర్ గండి సత్యం, మద్దాల సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వీరాంజనేయులు పాల్గొన్నారు.

నాతవరం హైస్కూల్లో..

నాతవరం: మండల కేంద్రంలో గల హైస్కూల్లో పామాయిల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైల పోతురాజు ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అల్లూరి నాతవరం మండలంలో పలు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా మనమంతా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తామరంలో..

మాకవరపాలెం: అల్లూరి జయంతి సందర్భంగా మండలంలో సచివాలయ కన్వీనర్ శ్రీధర్ విప్లవ వీరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంఈవో మూర్తి, సిబ్బంది అల్లూరికి నివాళులు అర్పించారు. తామరం ఉప సర్పంచ్ ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

గోవాడలో..

చోడవరం : గోవాడలో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి ధైర్యసాహసాలను ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో గోవాడ కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు బెహరా సత్యారావు, ఉప సర్పంచ్ మజ్జి ఏడువాక పాల్గొన్నారు.


అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తదితరులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

నర్సీపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు కళాశాల ఆవరణలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి అల్లూరికి నివాళులర్పించారు.

కుసుర్లపూడిలో..

రోలుగుంట: మండలం కుసుర్లపూడిలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా సచివాలయం వద్ద వైస్ ఎంపీపీ కొల్లు సన్యాశినాయుడు, సర్పంచ్ మద్దు అప్పలనాయుడు, అల్లూరి యూనియన్ సభ్యులు, స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మోహన్‌రావు, విద్యావతి, అప్పన రాంబాబు తదితరులు నిర్వహించి నివాళులర్పించారు.


అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో మాట్లాడుతున్న వైద్యాధికారి పూజ్య మేఘన

దేవరాపల్లి : ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే ఆవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఈ. పూజ్య మేఘన సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా జ్వరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎహెచ్‌వో పి. ప్రసాదరావు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈవోగా సత్యనారాయణ

కె.కోటపాడు : కె.కోటపాడు మండల విద్యాశాఖాధికారి-1గా కె.సత్యనారాయణ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గొలుగొండ మండలం నుండి కె.కోటపాడు మండలానికి సత్యనారాయణ వచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనను ఎంఈవో-2 డీవీడీ ప్రసాద్, ఎంఆర్‌సీ సిబ్బంది అభినందించారు.

విత్తన శుద్ధిపై అవగాహన

రావికమతం : రైతులు విత్తనాలు వేసే ముందు ఏ రకం వరి విత్తనాలనైనా బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ప్రకృతి వ్యవసాయం ముఖ్య ట్రైనీ రామలక్ష్మి తెలిపారు. దొండపూడిలో పలువురు రైతులకు బీజామృతం తయారీపై మంగళవారం అవగాహన కల్పించారు. 20 లీటర్ల నీటిలో 5 కేజీల పేడ, 5 లీటర్ల గోమూత్రం, పిడికెడు పుట్టమన్ను, 50 గ్రాముల సున్నం కలిపి తయారు చేయాలని వివరించారు. పీఆర్‌పీ గుణవతి పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై దృష్టి సారించాలి

కె.కోటపాడు : వసతిగృహాల్లో విద్యార్థుల చదువులపై వసతిగృహ సిబ్బంది ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కె.కోటపాడు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎ.కోడూరు సమీకృత వసతిగృహం, కె.కోటపాడు కళాశాల బాలికల వసతిగృహంలో జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్ మాట్లాడుతు వసతిగృహాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎ.కోడూరు సమీకృత వసతిగృహంలో చేరికకు 77 మంది, కె.కోటపాడు బాలికల కళాశాల వసతిగృహంలో చేరికకు 22 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వసతి గృహ అధికారులు పి.గంగునాయుడు, నాగలక్ష్మి తెలిపారు.

జగనన్న సురక్షతో ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

చోడవరం : ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలో సచివాలయం -2, ముద్దుర్తి సచివాలయాల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామసభల్లో ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్దుర్తి సభలో 310 మంది వివిధ సేవల కోసం దరఖాస్తులు చేసుకోగా వాటిలో 297 దరఖాస్తులను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. సచివాలయ-2 పరిధిలో 650 అర్జీలు రాగా 512 అర్జీలను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా నేరుగా ప్రభుత్వమే జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అవసరమైన సేవలందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఎంపీపీ గాడిగ కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చైతన్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ అమ్మాజి, సర్పంచ్‌లు కడిమి వెంకట్, బండి నూకాలమ్మ, ఎంపీటీసీల ఫ్లోర్‌లీడర్ పల్లా సంతోషిరమణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, ఏసీఎస్ కన్వీనర్ పతివాడ అప్పారావు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మోసూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజయరామరాజుపేటలో..

బుచ్చెయ్యపేట : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం అని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన విజయరామరాజుపేటలో 520 మందికి, ఆర్. శివరాంపురంలో 727 మందికి సర్టిఫికెట్లు అందించారు. జగనన్న సురక్ష సదస్సులో డీపీవో శిరీషా రాణి, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చోడవరం సచివాలయంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

కొండపాలెంలో..

రోలుగుంట : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా సమస్యలు పరిష్కారానికి చక్కని వేదిక అని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మండలం కొండపాలెంలో తహసీల్దార్ కె.వరహాలు బృందం, కొమరవోలు గ్రామంలో ఎంపీడీవో కె.ప్రభాకరరావు బృందాలు మంగళవారం ఆయా గ్రామాల సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. కొండపాలెంలో కుల, ఆదాయ, జనన, మరణ పత్రాలు తదితర సమస్యల కోసం 410 అర్జీలు ప్రజల నుంచి రాగా వాటికి అవసరమన ధ్రువపత్రాలను ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ప్రభుత్వ విప్ ధర్మశ్రీ లబ్ధిదారులకు అందజేశారు.

ఘనంగా బంగారమ్మ పండగ

కె.కోటపాడు : స్థానిక బంగారమ్మ అమ్మవారి పండగను మంగళవారం గ్రామస్తులు ఘనంగా జరిపారు. ఉదయం నుండే భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, ఆర్బీకే చైర్మన్ డోకల అప్పలనాయుడు, భూపతి త్రినాథ్, కోటి, బంగారు శ్రీను, భూపతి అంజి ప్రత్యేక పూజలు చేశారు.


అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

గిరిసీమల్లో.. సంక్షేమ ఫలాలు

- అవురువాడలో రూ. 2.97 కోట్లతో 165 గృహాల నిర్మాణం
- గడప గడపకు మన ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల : గిరిజన గ్రామాలకు బంగారు బాటలు వేసి నిరుపేద గిరిజనుల జీవితాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలో అవురువాడ పంచాయతీలో అవురువాడ, కొత్తపట్నం, తిరువాడ, అవురువాడ కాలనీలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మమేకం అయ్యారు. తిరువాడ గిరిలోని నిరుపేద అంధురాలు తుడతల అడవి తల్లమ్మ కుటుంబానికి స్థలం, ఇల్లు మంజూరు చేయాలని అధికారును ఆదేశించారు. అదే గ్రామానికి చెందిన నిరుపేద అభాగ్యురాలికి కొంత నగదు సాయం చేశారు. అవురువాడ పంచాయతీలో రూ. 2.70 కోట్లతో ఇంటింటి కుళాయి పనులు, రూ. 2.97 కోట్లతో 165 ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. తిరువాడ, అవురువాడ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం బూడి పాల్గొని జగనన్న అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని గర్భిణులను ఆశీర్వదించారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీలు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాస్, సర్పంచ్ కిముడు మోద హైందవి గుప్తేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు చెదల క్రిష్ణందొర, మాజీ సర్పంచ్ కోటి, వైఎస్సార్‌సీపీ నాయకులు కిముడు త్రిమూర్తులు, తంటపురెడ్డి బన్ని, మార్కెట్ కమిటీ చైర్మన్ శేనాపతి కొండలరావు, జేడీపేట సర్పంచ్ కొసిరెడ్డి క్రిష్ణమూర్తి, పడాల అప్పారావు, సయ్యపురెడ్డి నారాయణరావు, తాళ్లపురెడ్డి సోమన్నదొర, తాళ్లపురెడ్డి రాంబాబు, నాయిన ధన, పర్రే రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నర్సీపట్నం: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీ 15వ వార్డు పెదబొడ్డేపల్లిలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వార్డులో పర్యటించారు. ప్రజల అభ్యర్థన మేరకు ఐదు సచివాలయాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశామన్నారు. త్వరలోనే పనులు చేపడతారన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లో మంజూరైన హెల్త్‌కార్డును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేసారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహసీల్దార్ అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాదిలో 24 గంటలు వైద్య సేవలందేలా చూస్తా

గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట : మేజర్ పంచాయతీ వడ్డాది ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందేలా చేస్తానని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం దాడి వీధి, దొండా వీధి, తలారి, బ్రాహ్మణ, మేదర గొప్పు, వెలమ వీధి, రాజు వీధి, పాత కుమ్మరి వీధి, చిన బజారువీధి, అదట్రా వీధి, కోవెల వీధి, కచ్చారాళ్లు, రామాలయం గుడి ఏరియా, వేంకటేశ్వరస్వామి ఆర్చ్ ఏరియా, మోదమాంబ గుడి ఏరియాలో ప్రజలను కలుసుకుని మాట్లాడారు. 20 వేల జనాభా ఉన్న వడ్డాది ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందేలా చేయాలని పలువురు గ్రామస్తులు విప్ ధర్మశ్రీని కోరారు. అలాగే డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని కోరారు. స్పందించిన విప్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, కోపరేటివ్ అధ్యక్షుడు దొండా సన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న విప్ ధర్మశ్రీ

రూ. 5.27 కోట్లతో ఎం. అలమండ అభివృద్ధి

దేవరాపల్లి : ఎం. అలమండ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సహకారంతో రూ. 5.27 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు పోతల లక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీటీసీ పోతల వెంకటరావు, పాల సంఘం అధ్యక్షుడు పొలిపిరెడ్డి రమణ, సిరపరపు సూర్యనారాయణతో కలిసి మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అనేక అభివృద్ధి పథకాలకు సహకరిస్తున్న డిప్యూటీ సీఎం ఎం. అలమండను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి, ఎంపీటీసీ వెంకటరావు

డ్వాక్రా సంఘాల సభ్యులకు అభయహస్తం పింఛన్లు మంజూరు

కె.కోటపాడు : పాడుగుపాలెంలో 60 ఏళ్లు పూర్తయిన 12 మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు వైఎస్సార్ అభయహస్తం పింఛన్లు మంజూరు అయ్యాయి. లబ్ధిదారులకు మంగళవారం ఎంపీటీసీ సభ్యురాలు లెక్కల గౌతమి పింఛన్ నగదు అందించారు. ఈ పింఛన్‌తో డ్వాక్రా సంఘాల సభ్యులకు ఆసరా దొరుకుతుందని ఆమె అన్నారు. పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు ఎంపీటీసీతో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీవోఏ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన

చోడవరం రూరల్: విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. కొత్తవూరు జంక్షన్ నాలుగు రోడ్ల కూడలి నుంచి ప్రారంభమైన విద్యార్థుల నిరసన కోర్టుల సముదాయం, విఘ్నేశ్వరాలయం మీదుగా ఆర్టీసీ కాంప్లెక్సుకు చేరుకుంది. అక్కడ మానవ హారంగా ఏర్పడి విద్యారంగంలో సమస్యల కారణంగా విద్యాప్రమాణాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని పీడీఎస్‌వో నాయకుడు సుంకర రుద్రి ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 13 రకాల డిమాండ్లతో ఎంపీడీవోకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో నాయకులు ఎ.మౌనిక, ఎం.సన్యాసయ్య, శ్రీహరి, మిత్ర, రాజేష్, అనిల్ పాల్గొన్నారు.

రహదారి విస్తరణకు మార్గం సుగమం


మెయిన్ రోడ్డులో మార్కింగ్ చేస్తున్న సిబ్బంది

రావికమతం : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశాలతో కొత్తకోట గ్రామంలో మెయిన్ రోడ్డు విస్తరణకు మంగళవారం ఎట్టకేలకు 80 అడుగులకు మార్కింగ్ జరిగింది. ఆర్అండ్‌బి జేఈ కె.నారాయణరెడ్డి, రెవెన్యూ, సర్వే అధికారులు మాత్రమే ఈ దఫా మార్కింగ్‌లో పాల్గొని రహదారి సెంటర్ మార్క్ నుంచి చెరొక వైపు 40 అడుగుల చొప్పున మార్కింగ్ ఇచ్చారు. మార్కింగ్ ఇ విషయంలో గతంలో ఇరుపక్షాల నాయకులు, వ్యాపారుల జోక్యంతో ఇది వివాదంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జోక్యం చేసుకున్నారు. గతంలో కొన్ని దుకాణాల వద్ద షట్టర్ల వరకూ మార్కింగ్ రాగా నేడు దుకాణం సగానికి మార్కింగ్ వచ్చింది. దీంతో అంతటా ఒకేలా ఉండటంతో వ్యాపారులు సైతం సమ్మతించినట్లయింది. త్వరలోనే వారందరికీ నోటీసులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధపడుతున్నారు.